# ఆశే మృత్యం

పోస్ట్ వచ్చే టైమ్ అయింది కదండీ! ఎమ్. ఓ. ఏమైనా వచ్చిందా?"

"లేదు జానకీ. ఇంకా పోస్ట్ రానట్టే. ఏమైనా కాని అలా పోస్టాఫీసు వరకు వెళ్ళొస్తా. కొంచెం ఆ కర్ర ఇలా అందివ్వు." అని ఈజీచైర్ లోంచి లేచి టవల్ భుజాన వేసుకొని, చెప్పు లేసుకొని భార్య అందించిన కర్ర అందుకొని మెల్లగా పోస్టాఫీసుకు బయలు దేరాడు పంతులు.

అలా గుమ్మందాకా వెళ్ళాడో, లేదో, "పోస్ట్" అన్న కేక విన్పించింది.

"ఆ.... పోస్ట్ వచ్చేసింది జానకీ!" అని ఉత్సాహంగా బయటి కెళ్ళి పోస్టుమ్యాన్ చేతిలోంచి కవర్ అందుకున్నాడు.

"ఎవరు రాశారండీ పెద్దాడా? చిన్నాడా?"

"ఆ.... ఆ పెద్దాడే రాశాడు."

"ఏం రాశాడో చదవండీ"

"ఆ చదువుతాను కానీ ఆ కళ్ళజోడు ఇలాతే"

లోని కెళ్ళి కళ్ళజోడు తెచ్చి ఇచ్చింది.

"ఆc....

మహారాజ రాజశ్రీ నాన్నగారికి,

మీ పెద్దబ్బాయి పవన్ నమస్కరించి వ్రాయునది ఇక్కడంతా క్షేమం. మీరు వ్రాసిన ఉత్తరం చేరినది. ఒకటా, రెండా, నలభై వేలు. అంత డబ్బు మా దగ్గర ఎక్కడుంది.

"డబ్బు పంపితే అప్పు తీరుతుంది, లేకపోతే అప్పుల వాళ్ళకు ఇల్లు స్వాధీనం చేయవలసి వస్తుంది" అని రాశారు. పాత ఇల్లు కదా? అప్పుల వాళ్ళకే వదిలేయండి. నీవు, అమ్మ వేరే ఇల్లు అద్దెకు తీసుకొని ఉండండి.

నేను, తమ్ముడు అంతో, ఇంతో నెల నెలా డబ్బు పంపుతాము. తమ్ముడు హరీష్ కూడ ఆ మాటే చెప్పమన్నాడు. మిమ్మల్ని ఇక్కడికే తీసుకు వద్దామనుకుంటే ఇక్కడి వాతావరణం మీకు పడదు అయినా వయస్సై పోయింది, ఇంత దూరం ప్రయాణం చేయలేరు. అమ్మకు నా నమస్కారములు తెల్పండి.

ఇట్లు,
మీ పెద్ద కుమారుడు
పవన్

ఉత్తరం చదవడం పూర్తి చేసి కళ్ళలో ఎంత ఆపినా ఆగని కన్నీళ్ళతో భార్య వైపు చూశాడు.

ఆమె పరిస్థితీ అలాగే ఉంది. గుండె లోంచి ఎగసి వస్తున్న బాధను అణచుకోలేక కన్నీళ్ళత భర్త వైపు చూసింది.

"ఏమండీ! ఏమిటండీ ఇది ..? వీళ్ళు... మనం మనం కన్న కొడుకులేనా? మన కోరికలను చంపుకొని మన కలల్ని వారిలో చూసుకోవాలనుకున్న ఆశకు ఫలితమా? డబ్బు పంపుతారట డబ్బు. ఇప్పటికి మన కోసం ఒక్క పైసా పంపని వాళ్ళు; మనం చచ్చామో, బ్రతికామో, తెలిసికోడానికి ఒక ఉత్తరం ముక్క రాయటానికి బరువైన వాళ్ళు మనకు... డబ్బు... పంపుతారా? ఎన్నుకొని ఏం లాభం? వాళ్ళను కన్న ఇదో ఈ కడుపు మంచిది కాదండీ. ఈ కడుపులో ఇలాంటి అగ్నిని వీళ్ళు రగిలిస్తారని తెలిస్తే వాళ్ళను ఆనాడే చంపేసేదాన్ని. తల్లీ, తండ్రిని ఇంత క్షోభపెట్టిన వీళ్ళకు మనలాగే జరగాలి." అంది ఏడుస్తూ.

"ఛ. ఊరుకో జానకీ. మన పిల్లల్ని మనం శపించుకో వచ్చా? ఎక్కడ వున్నా వాళ్ళ సుఖమే మనం కోరుకోవలసింది. చిన్నప్పుడు వచ్చీరాని మాటలతో "నాన్నా మనం ఇల్లు కట్టుకుందాం" అన్నప్పుడు సంతోషించాం. వాడిని ఓ ఇంజనీర్‌ను చేయాలనుకున్నాం. కాని, ఇప్పుడు ఓ ఇంజనీర్లై "నాన్నా ఈ ఇల్లెందుకు పాతది అమ్మేసేయ్" అన్నప్పుడు బాధపడాలి. తప్పదు.

కష్ట సుఖాలు మనుషులకు కాక, మానుల కొస్తాయా? ఇప్పుడే కదా ధైర్యంగా నిలబడాలి. రా! అలా కూర్చుందువు గాని" అని భార్యను ఓదారుస్తూ భుజంపై చేయి వేసి నెమ్మదిగా లోనికి తీసుకొచ్చి కుర్చీలో కూర్చోబెట్టి తను ఈజీఛైర్‌లో కూర్చున్నారు.

జానకమ్మ కళ్ళొత్తుకుంటూ

"ఇప్పుడెలా చేస్తారండీ? వాళ్ళు డబ్బు పంపుతారన్న ఆశతో నెల రోజులు గడువు అడిగారు. మరో రెండు రోజులకు గడువు కూడా తీరిపోతుంది. ఒకటా? రెండా? నలభై వేలు!! ఇప్పటి కిప్పుడు ఎవరి నడగాలి? ఆ బాకీ కూడా మనం తీర్చాల్సిందే కదా?"

"ఇల్లు అమ్మేస్తాంలే జానకీ. అంతకంటే మనం చేయగలిగిం దేముంది" అన్నాడు పంతులు బాధగా

"ఎలా అమ్ముతారండీ? ఈ ఇల్లు మన కష్టాన్ని చెప్తుంది కూలి వాళ్ళు సరిగా పని చేస్తారో, లేదోనని మీరు ఓ నెల సెలవు పెట్టి వాళ్ళతో సమానంగా పని చేసిన విషయం మీరు మరచి పోయారేమో గాని, నేను మరచి పోలేదు" అంది జానకమ్మ దుఃఖంతో గొంతు పూడుకు పోతుండగా.

"నాకు మాత్రం ఈ ఇల్లు కట్టేటప్పుడు నీవు చేసిన కష్టం గుర్తు లేదనుకున్నావా? మరేం చేయాలి చెప్పు? ఇప్పుడు అంత డబ్బు ఎక్కడి నుంచి తేవాలి?"

"నా నగలున్నాయి, అమ్మేయండి" అంది వెంటనే.

"నీ నగలా!?"

"హు.... ఇంకా నీ నగలు ఎక్కడున్నాయి. పెద్దాడు ఇంజనీరింగ్ చదవాలని ముచ్చట పడితే ఆ నగలన్నీ అమ్మి డొనేషన్ కట్టాం కదా!"

మళ్ళీ వెంటనే

"పోనీ! మన వూరి దగ్గరున్న పొలం అమ్ముదామా?"

"ఆ... అది మాత్రం ఎక్కడుంది జానకీ?"

చిన్నాడు ఎం. బిఏ. చదవాలని మొరాయిస్తే వాడికోసం ఆ పొలం అమ్మేసాము. అది అమ్మగా, వాడి చదువు పూర్తికాగా, ఇంకా కొంత మిగిలితే అమ్మాయికి పెళ్ళి చేద్దామని మన మనుకుంటే,

"ఎందుకమ్మా చెల్లాయికి అప్పుడే పెళ్ళి, మేమిద్దరం ఫారెన్ వెళ్ళి డబ్బు పంపుతాం, మేమే వరుణ్ణి వెదికి పెళ్ళి బ్రహ్మాండంగా చేద్దాంలే" అని వాళ్ళంటే, నువ్వు నిజమేనని నమ్మి, ఆ డబ్బు, దాంతో నేను రిటైర్డ్ కాగా వచ్చిన డబ్బు, ఇంటిమీద అప్పుగా కొంత డబ్బు తెచ్చి వాళ్ళు ఫారిన్ వెళ్ళడానికి ఇచ్చాం "

"ఇచ్చామండీ. అంతా వాళ్ళకే ఇచ్చాం. ఇంకేం మిగిల్చారండీ వాళ్ళు మనకు? అడుక్కు తినమన్నారు.

"పిచ్చి పిల్ల! ఒక్కగా నొక్క ఆడపిల్ల ఇద్దరి తో బుట్టువుల మధ్య పుట్టితే దాని అచ్చటా ముచ్చటా తీర్చలేక పోయాం. ఆనాడు అది అన్నమాటలే నిజమయ్యాయి. ఎక్కడుందో ఏ

## క్రీడారంగం క్విజ్-4

జవాబులు:-

(1) ఎడ్విన్ మోసెస్ (హార్డిల్స్); స్టీవ్ డేవిస్ (స్నూకర్) (2) 1973 లో (3) పీలే (4) మైక్ గాటింగ్ (5) బ్రెజిల్‌కి చెందిన జిజికో (6) హవాసింగ్ (7) రష్యాకి చెందిన "టాట్యా నాకజన్‌కినా (1976 లో) (8) 1960 లో ఆస్ట్రేలియాకు చెందిన "నీల్ ఫ్రేజర్" (9) గ్యారీ కాస్పరోవ్ (20 సెకన్ల టానిక్ ప్రకటన) (10) పక్.

కష్టాలు పడుతోందో నా తల్లి."

"అవును జానకీ! ఒక్క ఆడపిల్లైనా దాని కోరికేదీ మనం తీర్చలేదు. ఇంటర్ ఫస్ట్ క్లాసులో పాసై, "నాన్నా! నేను ఎం. బి. బి. ఎస్. ఎంట్రెన్స్ రాస్తాను. కోచింగ్ కెళతాను నాన్నా!" అంటే...

ఆడపిల్ల కెందుకే అంత పెద్ద చదువులు? నీవంత చదువు చదివితే నీకు సరితూగే మొగుణ్ణి వెతకలేం అని కోచింగ్ ఇప్పించ లేదు. కోచింగ్ లేకున్నా ఎంట్రెన్స్ రాసి ర్యాంక్ తెచ్చుకుంటే పెద్దాడి చదువుకు డబ్బు పంపాలంటే కష్టమవుతుందని దాన్ని ఎం. బి. బి. ఎస్.లో చేర్పించకుండా మాన్పించాం. అప్పటి దాని ముఖంలో బాధ నాకు ఇప్పటికీ గుర్తే. పెద్దాడి కోసం, చిన్నాడి కోసం నీవు ఏమేమో తయారు చేస్తే-

"పెద్ద- వాళ్ళంటేనే నీకు ఇష్టంలే. నా కోసమని నీవేమైనా చేస్తున్నావా? ఎప్పుడూ ఇది పెద్దాడి కిష్టం- ఇది చిన్నాడి కిష్టం అని చేసి పెడుతుంటావ్. రేపు వాళ్ళ పెళ్ళాలొచ్చాక నిన్ను, నాన్నను అలాగే చూసుకుంటారేమో చూద్దాంలే" అని ఎగతాళి చేసేది-

ఆ మాటలే నిజమయ్యాయి.

ఆ మాటలే నిజమయ్యాయి. వాళ్ళ కోసం ఆస్తులంతా అమ్ముకున్న వాళ్ళం, ఒక్క ఆడపిల్ల పెళ్ళి కూడా చేయలేక పోయాం. మనం చేయలేదని బాధపడకుండా దానికి ఇష్టమైన వాడిని వెతుక్కుంటే మన కులం కాదని పెళ్ళి ఖర్చు కూడా లేకుండా దాన్ని ఇంటినుంచి తరిమేశాం" అన్నాడు పంతులు ఏడుపు మేళవించిన గొంతుతో.

"మన కర్మండీ!! దేవుడు ముసలితనంలో ఇలాంటి బాధలు పడమని రాసిపెట్టాడు. దేవుడున్నాడు అంటారే, ఉంటే ఏదో ఒక రూపంలో మనల్ని ఆదుకో కూడదూ?"

"జానకీ! ఆకలేస్తోంది భోజనం చేద్దామా? ఏపాటు తప్పినా సాపాటు తప్పదు కదా?"

"నాకు ఆకలిగా లేదు. మీకు వడ్డిస్తాను పదండి."

"నేనొక్కడినే ఎప్పుడైనా భోంచేశానా జానకీ? నీవు తినకపోతే ఆ భోజనం నాకు మాత్రం ఎందుకు?"

"సరే పదండి. ఎలా జరగాలనుందో అలా జరుగుతుంది" అని కన్నీళ్ళు తుడుచుకుంటూ వంటింటి వైపు కదిలింది.

* * * * * * * * *

రాత్రి 8 గంటలయ్యింది. పంతులు గారు భగవద్గీత చదువుతూంటే వింటూ కూర్చుంది జానకమ్మ. అది వింటుందన్న మాటేగానీ రేపటి దిగులు ఆమె గుండెల్లో గుబగుబ మంటూంది. ఇంతలో ఇంటి ముందు రిక్షా ఆగిన శబ్దం అయ్యింది.

"ఏమండీ మన ఇంటి ముందు రిక్షా ఆగిన శబ్దం ఏదో అయిందండీ."


"ఆ.... నీ పిచ్చిగాని, మనింటికి, ఇప్పుడు ఎవరొస్తారు జానకీ?"

"ఆ.... మనింటికి ఎవరొస్తారు" అని మళ్ళీ గేటు తీసిన శబ్దం కావడంతో -

"మనింటికే అన్నట్టుంది, చూసొస్తా నుండండి" అని లేచి గుమ్మం వరకు వెళ్ళింది.

వచ్చిన వాళ్ళు గుమ్మం దగ్గరికి వచ్చేశారు.

"ఎవరమ్మా నీవు?" అంది జానకమ్మ వచ్చిన ఆ



ఆడమనిషి వైపు చూస్తూ.

"అమ్మా! నన్ను కనుక్కోలేదా? నేనమ్మా. నీ శిల్పను" అని ఎదురుగా ఈజీ చైర్‌లో కూర్చొని వున్న తండ్రిని చూసి.

"నాన్నా! లోపలికి రావచ్చా నాన్నా?" అంది.

అప్పుడు గుర్తించారు ఆ గొంతును ముసలి దంపతులిద్దరూ.

"అమ్మా! శిల్పా! నువ్వా?!" అన్నారు ఇద్దరూ ఒకేసారి. ఆశ్చర్యంగా.

"తల్లీ ఎన్నాళ్ళకు వచ్చావమ్మా." అని పైకి లేచి కూతురి వైపు వస్తూ.

"శిల్పా! వీళ్ళిద్దరూ నా మనవళ్ళేనా?" అల్లుడు గారు రాలేదామ్మా?" అంది జానకమ్మ.

"నమస్కారమండి. నేను మీ అమ్మాయి వెనకాలే వున్నాను. మీరు ఇంట్లోకి రానిస్తారో? లేదో నని...." అన్నాడు శిల్పా వెనక నుండి ప్రక్కకొచ్చి.

"అప్పుడు చేసిన పనికి ఇప్పుడు సిగ్గు పడుతున్నాం. నీ మాటలతో మమ్మల్నింకా సిగ్గుపరచకు బాబూ" అన్నారు పంతులు బాధగా.

"లోపలికి రండి బాబూ! రామ్మా శిల్పా! రండర్రా.... రండి. నేను మీ అవ్వను, ఈయన మీ తాతయ్యా" అని మనవళ్ళ వైపు చేతులు చాపుతూ అంది జానకమ్మ.

"వీళ్ళ పేరేమిటే శిల్పా" అంది కూతురి వైపు చూస్తూ.

"వీడు పెద్దబ్బాయి. వీడి పేరు తులసీరాం, వీడు చిన్నబ్బాయి. వీడి పేరు జానకిరాం" అంది నవ్వుతూ.

ఇద్దరూ ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు, ముసలి వాళ్ళిద్దరూ. వాళ్ళ కళ్ళలో కన్నీళ్ళు. ఇద్దరూ ఒక్కసారే ఫక్కుమని నవ్వారు.

పంతులు గారి అసలు పేరు తులసీ ప్రసాద్. ఇక జానకమ్మ పేరు జానకి.

పెళ్ళయిన కొత్తలో పంతులు గారు తనను పేరుతో పిలవమని ఎంత బ్రతిమిలాడినా పిలిచేది కాదు. ఇప్పుడు మనవళ్ళ్ని ఆ పేరుతోనే పిలవాలి. ఇప్పుడైనా ఆమె నోటి నుంచి తన పేరు వినాలన్న ముచ్చట తీరుతుంది కదా అని పంతులు గారు నవ్వితే—

ఆనాటి సంఘటన గుర్తొచ్చి జానకమ్మ నవ్వింది.


"అల్లుడి పేరేమిటే శిల్పా? చెప్పనే లేదు" అంది జానకమ్మ.

"నా పేరు సౌందర్ రాజన్ అండీ"

"వెళ్ళండి బాబూ లోనికెళ్ళి కాళ్ళు కడుక్కోండి. శిల్పా! అల్లుణ్ణి పెరట్లోకి తీసుకెళ్ళు, అంతలోగా నేను కాఫీ పెడతాను."

"అమ్మా! ఇప్పుడు నువ్వేం కష్టపడకు. కాఫీలేం వద్దుగాని, వేడి వేడిగా నేనే వంట చేస్తా. నాన్నా! చేయనా?"

"చెయ్ తల్లీ. నీ చేతి వంట తిని, ఎన్ని రోజులైందో" అన్నాడు పంతులు చెమ్మగిల్లిన కళ్ళతో.



ప్రసిద్ధ [illegible] శ్రీ [illegible]యన్ పట్టాభిరామ్ రచించిన "మ్యాజిక్ ఫర్ ఫన్" పుస్తకాన్ని రామకృష్ణ మఠంలో స్వామి ర[illegible] [illegible]స్తున్న దృశ్యం.

"భర్తను పెరట్లోకి తీసుకెళ్ళి బాత్‌రూం చూపించింది. పిల్లలకు ముఖాలు కడిగి, డ్రస్ ఛేంజ్ చేసి, తనూ ముఖం కడుక్కొని వంట పనిలోకి దిగింది.

వంట చేసి పిల్లలిద్దరికీ ముందు అన్నం తినిపించి పక్కలు పరచి పడుకో బెట్టింది.

అప్పటికే టైమ్ 9.30 అయ్యింది.

పెద్దవాళ్ళందరూ భోజనానికి కూర్చున్నారు.

"అమ్మా శిల్పా! ఈ రోజే చివరి రోజమ్మా మన మందరం ఈ ఇంట్లో కూర్చొని ముచ్చట్లాడటం, భోజనం చేయడం. నీ చిన్ననాటి ఇల్లును చివరి సారిగా ఈ రాత్రికి చూసుకోమ్మా." అన్నాడు కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా.

మీరేం బాధపడకండి నాన్నా. మిమ్మల్ని ఈ ఇంట్లో నుంచి వెళ్ళగొట్టే శక్తి ఎవ్వరికీ లేదు.

"నీకు తెలీదమ్మా శిల్పా! అప్పుల వాళ్ళు....

"నాకంతా తెల్సు నాన్నా. తెల్సేగా మేమంతా మీ కోసం ఇక్కడికి వచ్చాం."

"అవునండీ మామయ్య గారూ! శిల్పా ఫ్రెండ్ శీల అని ఈ వూరమ్మాయే, ఆవిడ భర్తకు ఈ మధ్యనే విశాఖపట్నంకు ట్రాన్స్‌ఫర్ అయిందట. ఒకసారి మార్కెట్‌లో శిల్పకు ఆవిడ కన్పించి మీ విషయమంతా చెప్పింది. శిల్ప, ఇంటికి వచ్చి ఒకటే ఏడవటం మొదలెట్టింది. మా అమ్మా, నాన్న అందరూ తరచి తరచి అడిగితే అప్పుడు చెప్పింది.

వాళ్ళు బాధపడి శిల్పా పేరిట, పిల్లల పేరిట వున్న డబ్బంతా డ్రా చేసి వెంటనే వెళ్ళ మన్నారు. ఇక్కడికి వచ్చినా, మీరు రానిస్తారో, లేదోనని బస్‌లో అంతా ఒకటే దిగులు శిల్పకు.

"డబ్బు తెచ్చాం. మీ కెంత అప్పుందో తీర్చేసి నిశ్చింతగా వుండండి మామయ్యా.

జానకమ్మ, పంతులు గారి కళ్ళలో ఆశ్చర్యం, ఆనందం.

"మీ దెంత గొప్ప మనసు బాబూ. గుణంచేత మనిషి గొప్పవాడు గాని, కులం చేత గొప్పవాడు కాలేడని నిజం చేసారు. మీరు ఇచ్చినా ఆడపిల్ల సొమ్ము మేము ఆశించకూడదు బాబూ" అన్నాడు పంతులు.

"హు... ఆడపిల్ల. ఆడపిల్ల తండ్రులను ఆపదలో ఆదుకోగూడదా నాన్నా?

ఆడపిల్లనని నన్ను మీ సంతానం లోంచి వేరు చేస్తారా నాన్నా?

మగవాళ్ళని వాళ్ళను అందలమెక్కించినందుకు, కన్న తల్లితండ్రుల మాటే మరచిన విశ్వాసఘాతకులు నాన్నా వాళ్ళు.

మీరు నాకు చెప్పించిన చదువుకు ఏదో ఒక ఉద్యోగం దొరికింది. ఈ డబ్బు మీరిచ్చిన భిక్షే నాన్నా!

మీరీ డబ్బు తీసుకోకపోతే అసలు మేము భోజనమే చేయం. ఇప్పుడే పిల్లల్ని తీసుకొని వెళ్ళిపోతాం" అంది ఏడుపు గొంతుతో.

"అమ్మా! శిల్పా! రాక రాక పుట్టింటికి వచ్చిన ఆడపిల్లను, కన్నీళ్ళతో భోజనం కూడా పెట్టకుండా పంపగూడదమ్మా. ఆడపిల్లని చిన్నప్పటి నుంచి నిన్ను వేరుగా చూసినందుకు ఇప్పుడు నీవే మమ్మల్ని ఆదుకోవాల్సి వచ్చింది.

ఆడపిల్లలేనమ్మా తల్లిదండ్రుల మీద ప్రేమ అభిమానం ఉండేదని ఇప్పుడు తెల్సుకున్నాం. ఆడపిల్ల కన్నవారికి ఆణిముత్యం లాంటిది.

"ఏమండీ! అది చెప్పినట్టు వినండి" అంది జానకమ్మ కన్నీళతో భర్త వైపు చూస్తూ.

"సరే! కానీ, ఒక్క షరతు శిల్పా! మా తదనంతరం ఈ ఇల్లు నీకు చెందేట్టు వ్రాస్తాం. దీనికి మాత్రం అభ్యంతర పెట్టకమ్మా" అన్నాడు కళ్ళలో ఆనంద భాష్పాలు రాలుతుండగా.

అందరూ భోజనాలు కానిచ్చి కరెంటు కోత కారణంగా కరెంటు పోవడంతో ఆరుబయట పక్కలు వేసుకున్నారు. వెన్నెల పిండారబోసి నట్టుంది. అందరి మనసుల్లో దిగులును ఆ పున్నమి చంద్రుడు తొలగించాడు.

నిన్నటి దిగులు లేదు వారి కళ్ళలో – రేపటి నిశ్చింత. వుంది వారి మనసుల్లో.